క్లుప్తంగా

24న పూల్ క్యాంపస్ డ్రైవ్



బ్రోచర్‌ను విడుదల చేస్తున్న చొప్పా ఎల్లారెడ్డి

రాజంపేట : ఈనెల 24 అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటలలోపు అరబిందో ఫార్మా లిమిటెడ్, నాయుడుపేట బ్రాంచి ఆధ్వర్యంలో పూల్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.స్వర్ణలత తెలిపారు. ఈ క్యాంపస్ నియామకాలకు ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, బి.ఫార్మ్, ఎంఎస్సీ, బీఎస్సీ అర్హత కలిగిన 2023, 2024, 2025లో ఉత్తీర్ణత చెందిన విద్యార్థులు కళాశాలకు విచ్చేసి పాల్గొంటారన్నారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను ఏఐటీఎస్ వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో నియామక అధికారి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ చైర్మన్‌గా సిద్దులయ్య



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న పూజారి

సుండుపల్లె : మండల పరిధిలోని మాచిరెడ్డిగారిపల్లె పంచాయతీ చిన్నబిడికిలో వెలసివున్న శ్రీరాం బాలాజీ దేవస్థానం నూతన కార్యవర్గ సభ్యులను గురువారం ఎన్నుకున్నారు. ఆలయ చైర్మన్‌గా మాచిరెడ్డిపల్లెకు చెందిన దేరంగుల సిద్దులయ్య, బి.చీకునాయక్‌ను ఉపాధ్యక్షులుగా, కోశాధికారిగా బి.గోపాల్‌నాయక్, ఏడుగురిని గౌరవాధ్యక్షులుగా, చుట్టుపక్కల గ్రామాల్లో 50 మందికి పైగా ఆలయ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు వారు తెలియజేశారు. ఆలయ పూజారి శ్రీలక్ష్మీ నారాయణస్వామి తీర్థప్రసాదాలు శాలువాతో నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.

పరామర్శ

రామాపురం (రాయచోటి జగదాంబసెంటర్) : రామాపురం మండలం చిట్లూరు దళితవాడకు చెందిన మాజీ ఎంపీటీసీ సగినాల శివశంకర్ తండ్రి వీరనాగయ్య మృతి పట్ల వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి సంతాపం తెలిపారు. వీరనాగయ్య దశదిన కర్మకాండ సందర్భంగా గురువారం చిట్లూరు దళితవాడలో వారి కుటుంబసభ్యులను స్థానిక నాయకులతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పరామర్శించారు. వీరనాగయ్య చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ రామాంజులు, మాజీ ఎంపీటీసీ హరినాథరెడ్డి, యువజన నాయకుడు సూరం వెంకటసుబ్బారెడ్డి, నాయకులు ఆదిరెడ్డి, నారాయణరెడ్డి, శంకర్‌రెడ్డి, సీతారాం, పవన్, గంగాధర్, రెడ్డయ్య, ఓబులేసు, నాగార్జున, సాంబశివ, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో స్వచ్ఛతా పక్వాడా



స్కూల్ పరిసరాలను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

పుల్లంపేట : మండలంలోని కొత్తపేట ఉన్నత పాఠశాలలో గురువారం స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమాన్ని ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు డివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటామని చెప్పారు. ప్రస్తుతం జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు. అలానే వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరత్నం, మల్లికార్జున, లక్ష్మణుడు, ఇంద్రావతి, ప్రసాద్ రెడ్డి, చంద్రశేఖర్, సంతోష్, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు



ఒంటిమిట్ట : మండల పరిధిలోని నరవకాటిపల్లి పంచాయతీలో గురువారం సర్పంచ్ లక్ష్మీ నరసమ్మ ఆధ్వర్యంలో డాక్టర్ అరుణ జ్యోతి స్వస్థ నారీ సశక్తి పరివార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పంచాయతీలోని గర్భిణులకు, దంత సమస్య బాధితులకు, కంటి రోగులకు పరీక్షలు జరిపారు. అలాగే అక్కడున్న ప్రజలకు క్యాన్సర్, బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. గర్భిణులకు పోషకాహారం వలన కలుగు లాభాలు గురించి వివరించారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

ఒంటిమిట్ట : మండల కేంద్రంలోని బస్‌స్టాప్‌లో గురువారం అనారోగ్యంతో వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు మండల పరిధిలోని పెద్దకొత్తపల్లి దళితవాడకు చెందిన సుబ్బరాయుడు అనే వ్యక్తి కొంతకాలంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి దేవాలయం వద్ద యాచకుడిగా ఉంటూ బుధవారం ఒంటిమిట్ట బస్ షెల్టర్‌లో నిద్రించి గురువారం తెల్లవారే సరికి చనిపోయినట్టు పోలీసులు తెలిపారు. మృతి సమాచారాన్ని ఆయన కుమారుడు శ్రీనుకు తెలియజేయగా సుబ్బరాయుడు మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లినట్టు చెప్పారు.

ప్రజల మనసుల్లో ప్రజానేత ఆర్ఆర్ శాశ్వతం

లక్కిరెడ్డిపల్లి : కీ.శే.లు మాజీ మంత్రివర్యులు ఆర్.రాజగోపాల్ రెడ్డి 12వ వర్ధంతి వేడుకను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన కుమారుడు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్ రెడ్డి తండ్రి రాజగోపాల్ రెడ్డి ఘాట్ వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి, గజమాలలు వేసి నివాళులర్పించారు. రాజగోపాల్‌రెడ్డి సేవలను కొనియాడారు. తనను నమ్మి తన వెంట నడిచిన ప్రతి కార్యకర్త, నాయకుడికి ఎప్పటికీ రుణపడి ఉంటానని భరోసా కల్పించారు. వివిధ మండలాల నుంచి తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులకు అల్పాహార విందును ఏర్పాటు చేశారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి, సింగల్ విండో మాజీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి, కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, మండల వైస్ ప్రెసిడెంట్ సమరసింహారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యూత్ సెక్రటరీ కాలాడి వినయ్‌కుమార్ రెడ్డి, సర్పంచ్‌లు చెంద్రాయుడు, మోహన్ రెడ్డి, గడ్డం ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బరాజు, రెడ్డన్నలు ఆర్.రాజగోపాల్ రెడ్డి ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు రవిరెడ్డి, గంగయ్య, దిలీప్ రాజు, రాఘవరెడ్డి, ఖాన్ బాషా, మన్సూర్, నవాజ్, అన్వర్, కాలాడి నాగిరెడ్డి, జాకీర్, విజయ్ కుమార్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మీసాల వెంకటరమణ, గజరాజు, ఓబులేశు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

రామాపురంలో మాజీ ఎమ్మెల్యేల నివాళి

రామాపురం (రాయచోటి జగదాంబసెంటర్) : దివంగత మాజీ మంత్రి రెడ్డప్పగారి రాజగోపాల్ రెడ్డి ప్రజల మనసుల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ప్రజానేత అని మాజీ ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, రెడ్డప్పగారి రమేష్‌కుమార్‌రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం ఆర్ఆర్ 12వ వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్‌సీపీ నాయకులు పప్పిరెడ్డి అమరనాథరెడ్డి, అయోధ్యపురం కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని హసనాపురం గ్రామంలోని గొల్లపల్లెలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని రాజగోపాల్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడారు. రాజగోపాల్‌రెడ్డి పేదల కోసం అనేక సేవలందించారన్నారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆర్ఆర్ వెలిగల్లు తదితర ప్రాజెక్టుల రూపకల్పనలో కీలకపాత్ర వహించారన్నారు. ఈ సందర్భంగా పప్పిరెడ్డి అమరనాథరెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యేలు ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ గడికోట జనార్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ మాసన వెంకటరమణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచులు నాగభూషణ్‌రెడ్డి, వెంకటరెడ్డి, రామాంజులు, బాబురెడ్డి, రఘు, మాజీ సర్పంచ్ రాజారెడ్డి, యువజన నాయకులు సూరం వెంకటసుబ్బారెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు యర్రంరెడ్డి, చలమారెడ్డి, నాగేంద్రరెడ్డి, రంగారెడ్డి, మాజీ డైరెక్టర్ ఆంజనేయులు, సయ్యద్ అమీర్, హాజీమ్, శివయ్య, కొవ్వూరి ఈశ్వర్‌రెడ్డి, దివ్యకుమార్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, భార్గవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాజగోపాల్ రెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్ రెడ్డి, నాయకులు



అభిమానులకు ఆహారం వడ్డిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌కుమార్‌రెడ్డిలు



హసనాపురంలో రాజగోపాల్‌రెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యేల నివాళి

సమస్యలపై గళమెత్తిన మున్సిపల్ కార్మికులు



రాయచోటి టౌన్: మున్సిపల్ కార్యాలయం ఎదుట సీఐటీయూ నాయకులు, కార్మికుల ధర్నా



రాజంపేట: మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

రాజంపేట : రాజంపేట మున్సిపల్ కార్మికులు గురువారం తమ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఏపీ మున్సిపాలిటీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీ రమణ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల జీవన విధానాలలో మార్పులు రావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. 17 రోజుల సమ్మె వేతనం హామీ ఇచ్చి ఇంతవరకు అమలు చేయలేదన్నారు. అనారోగ్య బారిన పడిన కార్మికులకు రూ.20 వేలు అందజేస్తామని చెప్పిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం ఆగదని ఈ సందర్భంగా కార్మికులు తెలియజేశారు. కార్యక్రమంలో కె.ప్రసాదు, లక్ష్మీదేవి, ఎంవీ రమణ, కోదండ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రాయచోటిలో..

రాయచోటి టౌన్ : మున్సిపల్ కార్మికులకు 12వ పీఆర్‌సీ అమలు చేసి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు డిమాండ్ చేశారు. గురువారం రాయచోటి మున్సిపల్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను ఆప్కాస్ రద్దు చేసి ఏజెన్సీలకు అప్పజెప్పి ఉద్యోగ భద్రత లేకుండా చేసే విధానాన్ని విరమించుకొని వారిని రెగ్యులర్ చేయాలని కోరారు. అలాగే సమ్మె కాలపు వేతనాలు ఇవ్వాలని కోరారు. వీరికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు పెంచిన వేతనాలు ఆగస్టు నుంచి చెల్లించాలని కోరారు. అలాగే వీరికి కొబ్బరినూనె, సబ్బులు, గ్లౌజ్‌లు, యూనిఫాం, నాణ్యమైన పనిముట్లు అందించాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లకు జీఓ నంబర్ 36 ప్రకారం రూ.24,500లు జీతం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బివి రమణ, రాంబాబు, చెన్నయ్య, అగ్గిరాముడు, శంకరయ్య, దేవా, తిరుపాల్, సిద్దయ్య, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



పెనగలూరు: పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ నిర్మలా జ్యోతి




సిద్దవటం: గర్భిణులకు సీమంతం జరుపుతున్న సూపర్‌వైజర్ శ్రీవిద్య

సిద్దవటం : పోషకాలు అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీ విద్య తెలిపారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామ సచివాలయంలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భాకరాపేట సెక్టార్ అంగన్‌వాడీ కార్యకర్తలు పోషక పదార్థాల మేళా నిర్వహించారు. చిన్నారులకు సామూహిక అన్న ప్రాసన, గర్భిణులకు సామూహిక సీమంతాలు జరిపారు. పోషకాహారం తీసుకుంటామని మహిళలు, తల్లులు, అంగన్‌వాడీ కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జన్మిస్తారన్నారు. రోజూ ఆహారంలో చిరుధాన్యాలను తప్పక తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కొత్తమాధవరం పీహెచ్‌సీ డాక్టర్ శివకుమార్, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ వాడకాన్ని తగ్గించాలి

పెనగలూరు : పోషకాహార విలువలను గర్భిణులు, తల్లులకు అవగాహన కల్పిస్తున్నట్లు సీడీపీఓ నిర్మలా జ్యోతి తెలిపారు. గురువారం మండలంలోని సాతుపల్లి హెచ్‌డబ్ల్యూ అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార విశిష్టతను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహారం తీసుకోకుంటే వచ్చే రోగాలను వివరించారు. అలానే పోషకాహారం వల్ల పొందే లాభాలను వివరిస్తూ.. తినాల్సిన ఆహారాలు, తగ్గించాల్సిన పదార్థాల గురించి తెలియజేశారు. ముఖ్యంగా గర్భిణులు, పిల్లల తల్లులు మొబైల్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. అంతకుముందు పోషకాహారాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ విజయ కుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉమామహేశ్వరీ, పద్మావతి, వసంత, భాగ్యమ్మ, అరుణ, ఏఎన్ఎం సుమలత, ఆశ కార్యకర్త రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

'కష్టపడేవారికి పార్టీలో గుర్తింపు'



పెద్దిరెడ్డిని కలిసిన మండల నాయకులు

పుల్లంపేట : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని పుల్లంపేట వైఎస్సార్‌సీపీ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ముస్తాక్, సీనియర్ నాయకులు కుమార్ రెడ్డి, రామనాథం, ఎం.శంకర్ రెడ్డిలు గురువారం తాడేపల్లిలో కలిసి పలు సమస్యలపై వారితో చర్చించారు. ఇందుకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పందిస్తూ పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని, అండగా ఉంటామని భరోసా ఇచ్చినట్లు వారు తెలియజేశారు. కార్యక్రమంలో రిజ్వాన్, వైఎస్సార్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

టార్గెట్ పూర్తి చేయాల్సిందే



వీఆర్వోలకు సూచనలు చేస్తున్న తహసీల్దార్

రాయచోటి టౌన్ : ఇచ్చిన టార్గెట్‌లను పూర్తి చేయాల్సిందేనని మండల తహసీల్దార్ నరసింహకుమార్ వీఆర్‌ఓలకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం వీఆర్‌ఓల సమావేశం నిర్వహించిన ఆయన పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన సుమోటో క్యాస్ట్ (కుల ధృవీకరణ) ప్రతి ఇంటిని పర్యవేక్షించి వారికి కుల ధృవీకరణ పత్రాలు అందించేందుకు కృషి చేయాలన్నారు. అలాగే జీఓఎంఎస్–30 ప్రకారం ఎవరైనా ప్రభుత్వ ఆస్థిలో అక్రమంగా ఇళ్లను నిర్మించుకొని ఉన్నారో అలాంటి వారు క్రమబద్ధీకరించుకొనే అవకాశం కల్పించేందుకు అవకాశం కల్పించాలన్నారు.

నివాళి

లక్కిరెడ్డిపల్లి : మండలంలోని దిన్నెపాడు గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు గజేంద్రారెడ్డి తండ్రి శివప్రతాప్ రెడ్డి (65) అనారోగ్యంతో బుధవారం సాయంత్రం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్ రెడ్డి, గడికోట మోహన్ రెడ్డి, ఆర్.రమేష్‌కుమార్ రెడ్డిలు గురువారం పర్వతరెడ్డిగారిపల్లిలో శివప్రతాప్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన మృతిపట్ల సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ గడికోట ప్రభాకర్ రెడ్డి, సుబ్బరాయుడు, ప్రభాకర్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, పఠాన్ వలీ, జనార్ధన్ రెడ్డి, యర్రంరెడ్డి, ఉప సర్పంచ్ రఫీ, ఎంపీటీసీలు జగన్ మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఉమాపతిరెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, జాకీర్, నాగేంద్ర, బాబు, సుబ్బరాజు, వెంకట్రామరాజు, నాగరాజు, వెంకటేష్, చాన్‌వలీ, జయరామ, పి.గంగిరెడ్డి, పెద్దపీరయ్య, ఓబులేశు, ఆంజనేయులు, వాసు తదితరులు నివాళి అర్పించిన వారులో ఉన్నారు.

పూర్వ విద్యార్థి ఔదార్యం



కొణిదెల సుబ్రమణ్యం నిర్మించిన వాటర్ ట్యాంకు

పెనగలూరు : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థి కొణిదెల సుబ్రమణ్యం తన తండ్రి కొణిదెల వెంకటసుబ్బయ్య జ్ఞాపకార్థం నీటి ట్యాంకును నిర్మించాడు. గురువారం నీటి ట్యాంకును తాతంశెట్టి నాగేంద్ర, ఎంపీడీఓ విజయారావులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యంను అతిథులు, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మహేష్ నాయుడు, ఉపాధ్యాయ బృందం కంబాలకుంట హరి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచండి



రాజీవ్ స్మృతి వనం నర్సరీలో పెంచిన మొక్కలు

సిద్దవటం : గ్రామాలు పచ్చదనంతో ఉండాలంటే ప్రతి ఒక్కరూ తమవంతుగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని గురువారం కడప ఫారెస్టు రేంజ్ అధికారి ప్రసాద్ తెలిపారు. సిద్దవటం మండలంలోని కడప – చెన్నై జాతీయ రహదారి రాజీవ్ స్మృతి వనంలో రెండు లక్షల పైబడి మొక్కలను నర్సరీ ద్వారా పెంపకం చేపడుతున్నామని చెప్పారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మొక్కలు కావాల్సిన వారు ఉచితంగా తీసుకెళ్లవచ్చని, కొండ ప్రాంతం, గ్రామాలు పచ్చదనంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు.

వాహనాల తనిఖీ



వాహనాల రికార్డులను చూస్తున్న ఎస్ఐ

వీరబల్లి : వీరబల్లి- రాయచోటి మార్గంలోని కస్తూర్బా పాఠశాల వద్ద గురువారం స్థానిక ఎస్ఐ నరసింహారెడ్డి తన సిబ్బందితో వాహనాల తనిఖీ చేశారు. వాహనాల రికార్డులను పరిశీలించారు. రికార్డులు లేని వారికి జరిమానా విధించారు. ముఖ్యంగా వాహనాలు నడిపే డ్రైవర్లకు లైసెన్సులు, ఇన్సూరెన్సులు కలిగి ఉండాలన్నారు. ద్విచక్రవాహనాలు నడిపే వారికి లైసెన్సులతోపాటు హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే జైలు పాలవుతారని హెచ్చరించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పంట నమోదు సమగ్రంగా చేపట్టాలి



పొలాలను పరిశీలిస్తున్న జేడీ శివనారాయణ

లక్కిరెడ్డిపల్లి : ప్రతి ఒక్క రైతు పంట వివరాలు నమోదు చేయించుకునేలా చొరవ చూపాలని జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు శివ నారాయణ పేర్కొన్నారు. గురువారం ఆయన మండలంలో పర్యటించి పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఈ–క్రాప్ బుకింగ్ కార్యక్రమం అమలు పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించి రైతుల వివరాలు సకాలంలో నమోదు అయ్యేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ పద్ధతిలో పంటలను సాగు చేస్తున్న రైతులను ఉత్సాహపరిచారు. సహజ వ్యవసాయాన్ని అనుసరించడం ద్వారా పంటల ఉత్పాదకత పెరగడంతోపాటు ఖర్చులు తగ్గుతాయని వివరించారు. ప్యాడీలైన్ సోయింగ్ (వరి వరుస విత్తనం) ప్రదర్శనను పరిశీలించారు. సహజ వ్యవసాయంలో ముఖ్యమైన ద్రవ జీవామృతం తయారీ విధానాన్ని, దాని వినియోగాన్ని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి రాజకుమారి, వ్యవసాయ విభాగ అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే రణభేరి



నిరసన ర్యాలీ చేస్తున్న ఉపాధ్యాయులు

రైల్వేకోడూరు అర్బన్ : విద్యారంగ, ఆర్థిక సమస్యలపై ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి, పీఆర్సీ అమలు, కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు తదితర సమస్యలు పరిష్కరించాలని గురువారం యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ స్థానిక టోల్ గేట్ వద్ద ఉపాధ్యాయులు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయులకు సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. డీఏలను ప్రకటించి పీఆర్‌సీని వెంటనే నియమించాలని కోరారు. మధ్యంతర భృతి, బదిలీలు మొదలగు సమస్యలు పరిష్కరించకుంటే ప్రభుత్వంపై రణభేరి తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కె.సురేష్‌కుమార్, లక్ష్మిరాజ, జయచంద్రారెడ్డి, హరిప్రసాద్, జాబీర్, మనోహర్, రామ్మూర్తి, నరసింహుడు, వెంకటేశ్వర్లు, నారాయణ, సుధాకర్, శ్రీను, దస్తగిరి, సోమశేఖర్, సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే జరిమానా



పార్కింగ్ విషయమై కార్యాలయాల అధికారులతో మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ కుళ్లాయప్ప

రాయచోటి టౌన్ : ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే భారీ జరిమానా విధిస్తామని రాయచోటి ట్రాఫిక్ సీఐ కుళ్లాయప్ప హెచ్చరించారు. గురువారం రాయచోటి పట్టణంలోని చెక్‌పోస్ట్ వద్ద నుంచి ఠానా నాలుగు రోడ్ల వరకు రోడ్డుకు ఇరువైపులా షాపుల వద్ద, ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల వద్ద పార్కింగ్ చేసి ఉన్న వాహనదారులు, సంబంధిత అధికారులు, షాపు యజమానులను పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. వాహనాలు రోడ్డుపై పార్కింగ్ చేయడం వలన ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందన్నారు. వాహనదారుల కోసం ప్రత్యేకంగా షాపుల యజమానులు, కార్యాలయాల అధికారులు డ్రైనేజీ కాల్వపై కల్వర్ట్‌ను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. అలా కాకుండా రోడ్డుపై వాహనాలు ఆపితే షాపు యజమానులు, కార్యాలయాల అధికారులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు



బీచ్ వాలీబాల్ పోటీల్లో రాష్ట్రస్థాయికి చేరుకున్న వారితో ఉపాధ్యాయ బృందం



రగ్బీ పోటీలకు పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

నందలూరు : మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థినులు కడప స్పోర్ట్స్ స్కూల్, పులివెందులలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన స్థాయి అండర్–19, అండర్–17, అండర్–14 రగ్బీ పోటీలలో ఉత్తమ ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వరి మాట్లాడుతూ జి.గురు స్నేహలత (ఇంటర్మీడియట్), పి.లక్ష్మీ స్పందన (10వ తరగతి), వై.నవ్యశ్రీ(9వ తరగతి), వై.మహిమ(9వ తరగతి)లు రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థినులు క్రీడల్లో ఇలా రాణించటానికి కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు కేజీ సునీతను, విద్యార్థినులను ప్రిన్సిపల్, సిబ్బంది, తల్లిదండ్రులు అభినందించారు.

బీచ్ వాలీబాల్ పోటీలకు పాటూరు విద్యార్థులు

కడప జిల్లా కమలాపురం మండలం పెద్దచెప్పలిలో జిల్లా స్థాయిలో జరిగన బీచ్ వాలీబాల్ పోటీలలో టోర్నమెంట్ కం సెలక్షన్లలో పాటూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందని యేసుప్రియ, సంధ్య అనే విద్యార్థినులు ప్రథమస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవీలత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యేలా విద్యార్థినులను తీర్చిదిద్దిన పీడీ సుస్మితను అభినందించి, విద్యార్థినులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలలో తమ విద్యార్థులు రాణించాలని పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఆకాంక్షించారు.

న్యాయమైన సమస్యలు పరిష్కరించండి



నిరసన తెలుపుతున్న విద్యుత్ కార్మికులు

రాయచోటి : కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ జేఏసీ ఆధ్వర్యంలో విద్యుత్ కార్మికులు ధర్నా నిర్వహించారు. రాయచోటి విద్యుత్ సర్కిల్ కార్యాలయం ఎదుట గురువారం మధ్యాహ్న భోజన సమయంలో ఉద్యోగులు, సిబ్బంది నినాదాలు చేస్తూ నిరసనలు తెలిపారు. విద్యుత్ సంస్థలో 20 ఏళ్లుగా పనిచేస్తున్న వారిని సంస్థలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎనర్జీ అసిస్టెంట్లను సంస్థలో విలీనం చేసి పాత రెగ్యులేషన్స్‌ను అమలు చేయాలని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ చేపట్టిన నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున స్పందన లభించింది.

పోస్టర్ల ఆవిష్కరణ



సిద్దవటం : భవిష్యత్తు పోరాట సభను విజయవంతం చేసేందుకు విజయవాడలోని ఎస్‌బీకే విజ్ఞాన కేంద్రంలో అక్టోబర్ 12న జరగనున్న దశాబ్ద ఐక్యత భవిష్యత్తు పోరాట సభను విజయవంతం చేయాలని సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కడప జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం వారు సభా పోస్టర్‌లను ఎంఆర్‌పీఎస్ సిబ్బంది, టైం ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించి, పోస్టర్‌ను ఎంఆర్‌పీఎస్ కార్యాలయ గోడలకు అతికించి నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బందిని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఏపీ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ ఏర్పడి దశాబ్దకాలం పూర్తయిన నేపథ్యంలో అక్టోబర్ 12న దశాబ్ద ఐక్యత భవిష్యత్తు పోరాట సభను ఏర్పాటు చేస్తున్నారని, సమగ్ర శిక్ష కింద పనిచేసే అన్ని విభాగాల ఉద్యోగాలు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

'చలో మెడికల్ కళాశాల' జయప్రదం చేయండి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు నరేష్

కలికిరి(వాల్మీకిపురం): 'చలో మెడికల్ కళాశాల' జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్సీ చింతల రామచంద్రారెడ్డి కోరారు. జిల్లాలోని మదనపల్లి మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు నిరసనగా శుక్రవారం ఆరోగ్యవరం మెడికల్ కళాశాల ఆవరణలో వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియచేయడంలో భాగంగా శాంతియుత నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

వైద్య విద్యకు దూరం చేస్తున్న 'కూటమి'

కలికిరి: కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తోందని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.నరేష్ అన్నారు. కలికిరిలో స్థానిక విద్యార్థి సంఘం నాయకులతో కలిసి మాట్లాడుతూ వైద్య విద్యను పేదలకు చేరువ చేయడానికి మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలను నెలకొల్పారని, అయితే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ కళాశాలలను ప్రైవేటు పరం చేయడం దారుణమన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీ కరణపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నా కూటమి ప్రభుత్వం పట్టించుకున్నపాపాన పోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. యుగంధర్, శామ్యూల్, ఫయాజ్,భానుప్రకాష్,జాకీర్,గిరిధర్ పాల్గొన్నారు.